ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం, జులై 14, 2026

# మస్తు ధూంధాంగా నల్లకుంట బోనం..

## అమ్మోరికి బియ్యం పోసిన దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్..



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 14:** మన నల్లకుంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రాబిన్ అన్న ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల పండుగ గిట్లనే మస్తు జోష్‌తో నడిచింది. పోచమ్మ, ఎల్లమ్మల జాతర అంటేనే మన హైదరాబాద్‌లా పూనకాలే కదా..అందుకనే, ఈ బోనం ఊరేగింపు ప్రోగ్రామ్‌కు చీఫ్ గెస్ట్‌గా మన మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ గారు హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా లావణ్య శ్రీనివాస్ గౌడ్ అమ్మవారి పూజలో కూర్చొని, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారి దయతో అందరం ముచ్చటగా ఉండాలె, అందరి ఇండ్లల్లో సంతోషాలు నిండాలె అని ఈ సందర్భంగా ఆమె కోరుకున్నారు.



పవన్ కళ్యాణ్ సర్జరీపై భార్య అన్నా భావోద్వేగ పోస్ట్ వైరల్.. ఆరోగ్యంపై కీలక అప్‌డేట్ 2



షాబాద్ ఆరుగురి హత్య కేసు.. రాజ్‌కుమార్‌పై భార్య కుటుంబం సంచలన ఆరోపణలు 2




మోదీ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన నాయకుడు.. బేర్ గ్రిల్స్ ప్రశంసలు 3




పాపం హాస్పిటల్ బెడ్‌పై భర్త.. పక్కనే నిలబడి డ్యాన్స్ చేస్తూ రీల్స్ చేస్తూ పిచ్చులక్క. 3

# జర భద్రం భాయ్..
# పీఎం'జన ధన్'పేరుతో జబర్దస్త్ జోక్..!.

- ఫ్రీ పైసల పేరుతో వాట్సాప్‌ల బడివేగాళ్ల నయాప్లాన్..
- 'ధన లాభం' మెసేజ్ పక్కా 420 స్కామ్..
- నమ్మితే నిలువునా మునుగుడు ఖాయం!.
- లింకులు నొక్కొద్దు.. లత్కోర్ ముచ్చట్లు నమ్మెద్దు..!..




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14:** ఇప్పుడు గల్లీలల్ల, చాయ్ హోటళ్ల, వాట్సాప్ గ్రూపులల్ల ఒక్కటే ఖతర్నాక్ ముచ్చట



Today

ప్రధాన్ మంత్రి జన ధన్ యోజన (PMJDY) 2026

ప్రధాన్ మంత్రి జన ధన్ యోజన (PMJDY) 2026 ద్వారా ప్రతి నెల

udqw.ohopv.xyz

ప్రధాన్ మంత్రి జన ధన్ యోజన (PMJDY) 2026 దరఖాస్తు ఫారం విడుదలైంది

అర్హులైన భారతీయ పౌరుల కోసం ప్రధాన మంత్రి జన ధన్ యోజన (PMJDY) 2026 దరఖాస్తు ఇప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

నడుస్తోంది. "అరేయ్ మామా.. ప్రధాన మంత్రి జన ధన్ యోజన కింద గిట్ల ఫ్రీగా పైసలు పంచుతున్నారటరా.. 13 ఏండ్ల పోరగాడి నుండి 65 ఏండ్ల ముసలోళ్ల వరకు మస్తుగ పైసలు ఇస్తున్నారట.. ఇగో గీ లింకు ఫామ్ నింపితే చాలు, దబ్బదబ్బ అకౌంట్ల లక్షలు పడతాయట అంటూ ఒక్క ఫార్వార్డుల మీద దద్దరిల్లింది. తెలిసినోడు, తెల్వనోడు, చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఈ లింకులను స్టేటస్‌లల్ల పెట్టి రచ్చ లేపుతున్రు.

### కానీ.. ఆగండి భాయ్..!

జర నిమ్మళంగా ఆలోచించండి. కష్టపడకుండా కాసుల వర్షం కురిపించడానికి కేంద్ర ప్రభుత్వం ఏమన్నా ఇక్కడ ఖైరతాబాద్ గణేష్ లడ్డూ పంచుతుందా.. లేదు బాస్.. ఇదంతా ఆన్‌లైన్ దొంగలు మిమ్మల్ని బక్రా చేయడానికి వేసిన పెద్ద 'బిస్కెట్'!

### అసలు ఆ లత్కోర్ ముచ్చట్లేంది?. వాళ్లు వేసిన స్కెచ్ ఏంది?

సోషల్ మీడియాలో తిరుగుతున్న ఆ వైరల్ మెసేజ్ సారాంశం ఇగో ఇట్ల ఉంది..13 నుండి 25 ఏండ్ల లోపు ఉన్న పొగరుబోతు పోరగాళ్లకు రూ.50,000 నుండి రూ.90,000ఇస్తారట. 25 నుండి 65 ఏండ్ల పెద్ద మనుషులకు రూ.90,000 నుండి ఏకంగా రూ2,00,000 ఇస్తారట...దరఖాస్తు ఫారం ఆన్‌లైన్‌లో రెడీగా ఉంది.. అప్లై చేసినోళ్లకు ఆల్రెడీ పైసలు పడ్డాయట.. గివన్నీ పచ్చి అబద్ధాలు భాయ్..

### అసలు నిజం ఏంది..?

కేంద్ర ప్రభుత్వం అసలు ఇలాంటి స్కీమ్ ఏది అనౌన్స్ చేయనే లేదు. ప్రధాన మంత్రి జన ధన్ యోజన అనేది పేదోళ్లకు బ్యాంక్ అకౌంట్లు తెరిపించడానికి పెట్టిన స్కీం. అంతే కానీ, అకౌంట్లలో ఊరికే లక్షలు కుమ్మరించే "లక్కీ బంపర్ డ్రా" కాదు.

### ఆన్‌లైన్ల బడివెగాళ్ల ప్లాన్ ఇదీ..

ఆ లింక్‌ను క్లిక్ చేస్తే మీ పర్సనల్ డీటెయిల్స్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఓటీపీలు అడుగుతారు. ఆశపడి అవి ఇచ్చామా.. ఇక అంతే సంగతులు.. మీ ఖాతాలో ఉన్న చిల్లరతో సహా మొత్తం స్వాహా చేస్తారు. పైసలు రావడం దేవుడెరుగు.. ఉన్న పైసలు ఊడిపోతాయి.ఏదైనా స్కీమ్ వస్తే ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లలో మాత్రమే చూసుకోవాలి.

### అన్నలూ.. అక్కలు ... ఎప్పుడు ఈ మూడు ముచ్చట్లు దిమాక్ లో పెట్టుకోవాలె..!

లత్కోర్ ముచ్చట్లు నమ్మి వాట్సాప్‌లో వచ్చే ఏ లింకు పడితే ఆ లింకును క్లిక్ చేయొద్దు. ఫార్వార్డులు జల్దీ ఆపు.. లేదంటే ఆపద కొని తెచ్చుకున్నట్టే ..నిజానిజాలు తెలియకుండా ఏ మెసేజ్‌ను గ్రూపుల్లో షేర్ చేయొద్దు. మీరు మోసపోవడమే కాకుండా, నలుగురిని ముంచిన వాళ్లవుతారు.

ఫ్రీగా ఫినాయిల్ కూడా రాదు.. ఉచితంగా వచ్చేది ఉల్లిగడ్డ కూడా లేదు ఈ రోజుల్లో.. కాబట్టి సైబర్ దొంగల మాయమాటలకు పడి బ్యాంక్ అకౌంట్లు ఖాళీ చేసుకోకండి... అన్నలారా... అక్కలారా బీ కేర్ ఫుల్..!

# కార్డు పంచాయితీ లేదు.. బోర్డు ఫీజుల తండ్లాట లేదు..

- జర్నలిస్టుల పిల్లలకు చదువంతా ఫ్రీ ఇయ్యాలె!
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 14:**

అక్రెడిటేషన్ కార్డుతో పంచాయితీ లేకుండా, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు కేజీ నుంచి పీజీ దాకా ప్రైవేట్, స్కూల్ స్కూళ్లలో, కాలేజీలల్ల రూపాయి ఖర్చు లేకుండా ఫ్రీగా చదువు చెప్పాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ లీడర్లు గట్టిగ అడిగారు. ఇయ్యాల మంగళవారం సెక్రటేరియట్‌లో విద్యాశాఖ మెయిన్ బాస్ యోగితా రాణాను కలిసి వినతిపత్రం చేతిల పెట్టిండ్రు.

జర్నలిస్టుల జీతాలు తక్కువ, ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు ఎక్కువ ఉన్నాయి, అందుకే ఈ జీవో తేవాలని ప్రెసిడెంట్ మామిడి సోమయ్య కోరిండ్రు. దీనికి మేడం రెస్పాండ్ అవుతూ... వేరే ఏ రాష్ట్రంలోనైనా ఇట్లా ప్రైవేట్ దాంట్లో ఫ్రీ చదువు ఇస్తున్నారేమో కనుక్కొని డిటైల్స్ ఇస్తే, గవర్నమెంట్‌తో మాట్లాడి ఆలోచిస్తామని జర పాజిటివ్‌గానే చెప్పిండ్రు. కానీ, మన స్టేట్‌లో టాప్ క్లాస్‌లో నడుస్తున్న గురుకుల విద్యాసంస్థల్లో మాత్రం జర్నలిస్టుల పిల్లలకు స్పెషల్ కోటా కింద సీట్లు ఇస్తామని గ్యారెంటీ ఇచ్చిన్రు. ఈ మీటింగ్‌లో ఫెడరేషన్ లీడర్లు తన్నీరు శ్రీనివాస్, కుంచెం శ్రీనివాస్, రవికుమార్ ఉన్నరు



# విశ్వకర్మల లడాయి సక్సెస్

## సీఎం రేవంత్ సైగ.. మంత్రి పొన్నం ఫోన్ కాల్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 14:** సర్కార్ కులగణనల విశ్వకర్మల పేరు మాయమైతే ఊరుకుంటారా భాయ్..మా వృత్తులను విడగొట్టొద్దు, ఒక్కటిగనే ఉంచాలె అని విశ్వకర్మ జేఏసీ లీడర్లు ఐదు రౌండ్ టేబుల్ మీటింగ్‌లు పెట్టి, సీదా సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికే పంచాయితీ తీసుకెళ్లారు. సీఎం సార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం... జేఏసీ గ్యాంగ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌ను కలిసింది. మంత్రిగారు కూడా ఆన్ ది స్పాట్ బీసీ కమీషన్ ఛైర్మన్‌కు ఫోన్ కొట్టి 'మ్యాటర్ సాల్వ్ చెయ్' అని ఆర్డర్ వేశారు. ఖైరతాబాద్ బీసీ కమిషన్ ఆఫీస్‌కు పోయిన జేఏసీ లీడర్లు దేవరకొండ కాళిదాస్, రాజమౌళి చారి బృందానికి ఛైర్మన్ నిరంజన్ గారు పక్కా హామీ ఇచ్చారు. "వచ్చే వారం మీటింగ్ ఓకే చేసి, ఐదు వృత్తులను కలిపి మళ్లీ విశ్వకర్మలుగానే ఉంచుతాం" అని చెప్పడంతో కథ సుఖాంతమైంది..



# సింగరేణిని కాపాడనీకే కిషన్ సారు 'భరోసా యాత్ర'..

## ప్రైవేట్ ముచ్చట లేదు, పైసల బకాయిలు వదిలేదే లేదంట!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:**

మన సింగరేణి సంస్థను, కార్మికులను కాపాడే 'సింగరేణి భరోసా యాత్ర' పట్టినరు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సారు. సింగరేణి ఖతం అయిపోతది అనేదంతా ఖాళీ పీలీ ముచ్చట అని కొట్టేసారు.మోదీ సాబ్ తెలంగాణకు బహుబలి బ్లాక్ ఇచ్చిండ్రు. తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను కూడా ఎలాంటి వేలం లేకుండా సింగరేణి జేబులో వేసిండ్రు. దీనితోటి ఇంకో 50-60 ఏండ్లు సింగరేణికి డోకానే లేదు అని కిషన్ భాయ్ క్లారిటీ ఇచ్చారు.ప్రైవేట్ కిస్సా ఖేల్ ఖతం: ప్రైవేటీకరణ అనేది అబద్ధం! సంస్థలో స్టేట్ గవర్నమెంట్‌ది 51% వాటా ఉంటే, కేంద్రానిది 49% మాత్రమేనని గుర్తు చేశారు.

గత బీఆర్ఎస్ సర్కార్ సింగరేణికి రూ. 24 వేల కోట్ల బకాయిలు ఎగ్గొట్టి, ఆ పైసలని పొలిటికల్ పనులకు మళ్లించింది. అప్పుడు కేసీఆర్ ఫ్యామిలీ గనులను పంచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే దందా చేస్తోంది! సింగరేణిని బంగారు బాతు లాగా వాడుతున్నారు" అని కిషన్ రెడ్డి గారు గట్టిగనే నిలదీశారు. 41 వేల పక్కా ఉద్యోగులు, 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల కోసమే ఈ ఫైటింగ్ అని చెప్పారు. కార్మిక సంఘాలన్నీ ఏకమై, ప్రభుత్వం దగ్గరికెళ్లి బకాయి గుంజుకోవడానికి రెడీ అవ్వాలని కోరారు. మొత్తానికి సింగరేణి గనుల రక్షణ.. కార్మికుల హక్కుల భద్రత.. కిషన్ రెడ్డి భాయ్ యాత్రతో సీన్ ఫుల్ హీటెక్కింది..

# హిమాయత్‌నగర్ లీడర్ల కిరాక్ ప్లాన్.. సర్ ఫాముల లొల్లికి కాంగ్రెస్ సహాయ కేంద్రాలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 14:** ఎలక్షన్ కమీషన్ తెచ్చిన ఎస్ఐఆర్ ప్రాసెస్ ఫామ్స్ నింపేందుకు జనాలు తిప్పలు పడుతుంటే, మన హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. జనం కష్టం చూసి డివిజన్‌ల 20 చోట్ల సహాయ కేంద్రాలు పెట్టి ఫాములు నింపి బీఎల్‌ఓల చేతికి ఇప్పించే సూపర్ ప్రోగ్రామ్ స్టార్ట్ చేసారు.ఈ సాయం సెంటర్ల ముచ్చట చూసేందుకు ఖైరతాబాద్ ఎస్ఐఆర్ ఇంచార్జ్ బసవరాజు శ్రీనివాస్ స్వయంగా విచ్చేసిండ్రు. "ఇక్కడ ఉన్న ఇబ్బందులన్నీ ఈఆర్ఓ సాబ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తం అని పక్కా భరోసా ఇచ్చిండ్రు. హాజరైన కాంగ్రెస్ సీనియర్ లీడర్ రామన్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్




నయీామ్, రాజేంద్రప్రసాద్, సంజీవరెడ్డి, జైస్వాల్, సౌదీ, సోహెల్ తదితర హస్తం పార్టీ లీడర్లు, బీఎల్ ఏలు ఈ ధూంధాం కార్యక్రమంలో ఫుల్ పాల్గొన్నారు!

# జీతాల లొల్లిపై గ్రేటర్ పారిశుధ్య కార్మికుల గరం డిమాండ్..

## సమ్మె కొడితే సిటీ బంద్.!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 14:** మన హైదరాబాద్‌ను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచే 18వేల500 మంది జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు ఇప్పుడు సర్కార్‌పై ఫుల్ గరం గా ఉన్నారు. ధరలు ఆకాశాన్ని తాకుతుంటే అరకొర జీతాలతో బతుకుడెట్లా భాయ్ అంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో కమిషనర్ సాబ్‌కు కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్మికులకు రూ. 26,000, సూపర్‌వైజర్లకు రూ. 35,000 కనీస వేతనంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, బయోమెట్రిక్ సడలింపులు అందించడానికి డిమాండ్ పెట్టారు.మా డిమాండ్లు సాల్వ్ చేయకపోతే పెద్ద ఎత్తున సమ్మె చేసి సిటీని జామ్ చేస్తాం" అని మున్సిపల్ వార్కర్స్ యూనియన్ లీడర్ వి. శ్రీనివాస్ పక్కా హెచ్చరిక జారీ చేసారు!



# చిట్టబోయిన నందకిషోర్ అరెస్ట్..కాచిగూడ పోలీసుల అర్ధరాత్రి యాక్షన్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 14:** మొన్న కాంగ్రెస్ లీడర్ శివచరణ్ రెడ్డి, యాదవ సంఘం లీడర్ ఈశ్వరమ్మపై లడాయి మాటలు మాట్లాడి యాదవ సంఘం మస్తు గరం అయింది. గిందుకే శివచరణ్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని పిలుపునిచ్చినందున సీన్ సగం రాత్రిలా సడన్‌గా మారింది. శాంతిభద్రతలు గిర్రున తిరగొద్దని కాచిగూడ పోలీసులు సోమవారం అర్ధరాత్రి గ్రేటర్ హైదరాబాద్ యాదవ్ సంఘం ఛైర్మన్ చిట్టబోయిన నందకిషోర్ యాదవ్ ఇంటికొచ్చి ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సీన్ కట్ చేస్తే.. పోలీసుల అఫీషియల్ రిపోర్ట్, శివచరణ్ రెడ్డి కౌంటర్ ఇంకా రావాల్సి ఉంది.

# గడ్కరీ, రామ్మోహన్‌తో రేవంత్ భాయ్ కతర్నాక్ బైటక్..

## ఢిల్లీల దోస్తుల ములాఖత్, పనులన్నీ పక్కా పటాఫట్..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:**

మన సీఎం రేవంత్ రెడ్డి సారు ఢిల్లీ టూర్‌ల ఫుల్ బిజీ అయిపోయిండ్రు. కేంద్ర మంత్రులతో వరుస మీటింగులు పెట్టి, రాష్ట్రాభివృద్ధి ఫైళ్లను ఒక్కొక్కటిగా దుమ్ము దులుపుతున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కలసి రీజినల్ రింగ్ రోడ్డు ముచ్చట్లు పెట్టిండు. "మన తెలంగాణ నేషనల్ హైవేల పనులు జల్దీ జల్దీ కానీయండి సాబ్" అంటూ పక్కా ప్లాన్ చూపించారు.పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి ఎయిర్‌పోర్టుల పంచాయితీ తేల్చేశారు. 2028 జూన్ 2 కల్లా వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు రెడీ అయిపోవాలి. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అయితే కాకతీయుల నవాబీ స్టైల్‌లా ఖతర్నాక్ కడతాం అని రేవంత్ అన్న ముచ్చట చెప్పారు. ల్యాండ్ గుంజుడు, పర్మిషన్ల తంతు, కన్స్ట్రక్షన్ కొట్టుడు, ఓపెనింగ్ రిబ్బన్ కటింగ్.. ఈ నాలుగు ముచ్చట్లతో పనులు జెట్ స్పీడ్‌లా నడుస్తున్నాయని సీఎం సాబ్ క్లారిటీ ఇచ్చారు. సహాయం చేసినందుకు కేంద్రానికి, రామ్మోహన్ భాయ్‌కి థాంక్స్ కూడా చెప్పారు. మొత్తానికి ఢిల్లీల దోస్తీ.. మన గల్లీల ప్రగతి.. పనులు మాత్రం పక్కా పటాఫట్ కాబోతున్నాయి భాయ్స్!



## పశ్చిమాసియా లొల్లి.. భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల భారీ నష్టాలతో ముగిశాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. దీంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి వెల్లువెత్తింది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియల్టీ, ఆటో స్టాక్స్‌లో భారీగా నష్టాలు నమోదయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 561.46 పాయింట్లు నష్టపోయి 77,054.94 వద్ద స్థిరపడింది. అలాగే, ఎన్ఎస్ఈ నిఫ్టీ 159 పాయింట్లు క్షీణించి 24,052.05 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. కొన్ని రక్షణాత్మక రంగాల షేర్లు నిలదొక్కుకున్నప్పటికీ, కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి దారితీసింది. నిఫ్టీలో హెచ్‌సీఎల్ టెక్, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ షేర్లు ఎక్కువగా నష్టపోయి సూచీపై భారం మోపాయి. ఈ బలహీనత బ్రాడర్ మార్కెట్లకు కూడా విస్తరించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.44 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.01 శాతం మేర నష్టపోయాయి.





## కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా..?


### - బండి సంజయ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 14:** ప్రపంచమంతా చూస్తున్నా.. ఒవైసీ కళాశాల చెరువులో లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నమ్మించే ప్రయత్నం చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి ఉన్న ఉత్సాహం, అందరికీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణలపై ఎందుకు చూపించడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా? లేక ఎంఐఎంతో ఉన్న రాజకీయ బంధం వల్ల ఆ సంకల్పం లోపించిందా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల కంటి జబ్బును నయం చేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కలిసి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని బండి సంజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కళ్లు పరీక్షించాక కూడా అక్కడ చెరువు ఆక్రమణ కనిపించకపోతే, అది కంటి లోపం కాదని, కచ్చితంగా రాజకీయ లోపమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ అవసరాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధి గీతలను ఇష్టమొచ్చినట్లు మారుస్తోందనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయన్నారు.

## షాబాద్ ఆరుగురి హత్య కేసు.. రాజ్‌కుమార్‌పై భార్య కుటుంబం సంచలన ఆరోపణలు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 14:**

షాబాద్‌లో సంచలనం సృష్టించిన ఆరుగురి హత్య కేసులో ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య చేసుకోవడంతో కేసులోని కీలక ప్రశ్నలకు ఇంకా సమాధానాలు దొరకాల్సి ఉంది. ఈ ఘటనలో భార్య సరిత, ఇద్దరు కుమారులను అత్యంత దారుణంగా హత్య చేసిన రాజ్‌కుమార్ చర్యపై సరిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన వెనుక మరో యువతితో రాజ్‌కుమార్‌కు ఉన్న సంబంధమే ప్రధాన కారణమని వారు ఆరోపిస్తున్నారు. సరిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ప్రేమించి పెళ్లి చేసుకున్న రాజ్‌కుమార్ కొంతకాలం సజావుగానే కుటుంబాన్ని నడిపాడని, అయితే తర్వాత ఓ బాలికతో సంబంధం పెట్టుకుని ఆమెను పెళ్లి చేసుకోవాలనే పట్టుదలతో భార్య, పిల్లలను నిర్లక్ష్యం చేయడం ప్రారంభించాడని తెలిపారు. అంతేకాకుండా కుటుంబ ఆస్తులను విక్రయించి ఆ బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం చేశాడని ఆరోపించారు. రాజ్‌కుమార్ నిర్ణయాన్ని సరిత తీవ్రంగా వ్యతిరేకించిందని, తమ ఇద్దరు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మరో వివాహం చేసుకోవద్దని ఎన్నోసార్లు వేడుకున్నప్పటికీ అతను వినలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకుందామని కూడా సరిత సూచించినట్లు వారు వెల్లడించారు. అయినప్పటికీ పరిస్థితి మరింత విషమించి చివరకు ఈ ఘోరానికి దారితీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు కూడా రాజ్‌కుమార్‌కు సహకరించారంటూ సరిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసుల నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. ఇక ఈ దారుణ ఘటనలో కుమార్తె, ఇద్దరు మనవళ్లను కోల్పోయిన సరిత



తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సహాయం అందలేదని, ప్రజాప్రతినిధులు కూడా పరామర్శించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ప్రభుత్వ సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తుండగా, రాజ్‌కుమార్ మరణంతో ఘటన వెనుక అసలు కారణాలపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.



## ఊరూరా తిరిగి బీఆర్ఎస్ కుట్రలను బయటపెడతాం: పొన్నం ప్రభాకర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 14:**

కాళేశ్వరం ప్రాజెక్టు సంక్షోభం, రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి మండిపడ్డారు. నిన్న బీఆర్ఎస్ శ్రేణులు రక్తం ప్యాకెట్లతో సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని, దీనికి బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. ప్రతి గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజనీర్ల సలహాలను పాటిస్తామని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

## హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ నివాసంలో ముగిసిన సోదాలు..

### భారీగా ఆస్తులు గుర్తింపు: ఏసీబీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 14:**

హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో సోదాలు ముగిశాయని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు.



ఈ సోదాల్లో అతని వద్ద ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు భారీగా గుర్తించినట్లు తెలిపారు. సోదాల అనంతరం ఆయన మాట్లాడారు. సుమధుర అక్రోపోలిస్‌లో 3బెడ్ రూం ఫ్లాట్, శ్రీవారి మెడోస్‌లో మరో ఫ్లాట్ ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వాసవి అట్లాంటిస్‌లో ఏకంగా మూడు ఫ్లాట్లు కొనుగోలు చేసినట్లు కనుగొన్నామని చెప్పారు. మసీద్ బండలో నాలుగు అంతస్తుల భారీ భవనం, జడ్చర్లలో 7 ప్లాట్లు, కొండాపూర్‌లో రెండు ప్లాట్లు ఉన్నాయని వివరించారు. శంషాబాద్, షాబాద్ పరిధిలో 4 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు తమకు ఆధారాలు లభ్యమయ్యాయని పేర్కొన్నారు. సోదాల్లో అర కిలో బంగారం, వెండి వస్తువులతో పాటు రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ సీజ్ చేశామని అన్నారు. అలాగే బచ్చు రవీందర్ పేరిట ఉన్న 4 బ్యాంక్ లాకర్లను గుర్తించి.. వాటిని ఫ్రీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. ఆస్తులతో పాటు ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా దాచి ఉంచిన 18 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు.

## జీహెచ్ఎంసీ వీధి దీపాల నిర్వహణపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 14:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) వీధి దీపాల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,341.60 కోట్ల స్ట్రీట్ లైటింగ్ ఓ అండ్ ఎం ప్రాజెక్టులో మార్పులకు ఆమోదం తెలిపింది. 10 ఏళ్ల పాటు లెడ్ స్ట్రీట్ లైట్ల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను సవరించింది. సీసీఎంఎస్ బాక్సుల మార్పు 6 నెలల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్ట్రీట్ లైట్ల మార్పునకు రెండేళ్ల గడువు విధించింది. అలాగే టెండర్ అర్హత ప్రమాణాల్లో కూడా మార్పులు చేసింది. సాల్వెన్సీ నిబంధనను కాంట్రాక్ట్ విలువలో 10 శాతానికి సవరించింది. ఏటా 15 వేల అదనపు లైట్ల సరఫరా చేయాలని.. 10 ఏళ్ల పాటు కొనసాగించాలని స్పష్టం చేసింది. ఈఎండీ, పెర్ఫార్మెన్స్ గ్యారంటీకి ఇన్సూరెన్స్ ష్యూరిటీ బాండ్లకు అనుమతి ఇచ్చింది. క్యూర్ ప్రాంత ప్రాజెక్టుకు జీహెచ్ఎంసీ నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం ప్రకటించింది.





## ప్రశాంత్ కిషోర్ ఆస్తులెంతో తెలుసా.. షాకే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం బీహార్‌లోని బంకీపూర్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నారు.

తొలిసారి ఎన్నికల కదనరంగంలోకి దిగారు. 2025లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ప్రచారానికే పరిమితం అయ్యారు. దీంతో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఇప్పుడు నేరుగా బైపోల్ ద్వారా పోటీ రంగంలోకి దిగారు. దీంతో బంకీపూర్ ఉప ఎన్నిక దేశ వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే బాంకీపూర్ ఉపఎన్నికకు ప్రశాంత్ కిషోర్ నామినేషన్ దాఖలు చేశారు.

తాజాగా అఫిడవిట్ వెలుగులోకి వచ్చింది. ఇందులో ఆస్తుల వివరాలు వెల్లడించారు. ప్రశాంత్ కిషోర్ పేరిట మొత్తం రూ.96.06 కోట్ల ఆస్తులు ఉండగా... ఆయన భార్య డాక్టర్ జాహ్నవి దాస్ పేరిట రూ.101.93 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ దగ్గర రూ.22.19 కోట్ల విలువైన చరాస్తులు ఉండగా.. ఆయన భార్య దగ్గర రూ.89.51 కోట్ల చరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. వ్యక్తిగత సంపదలో ప్రధాన భాగం వేదాస్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీలో ఆయనకు ఉన్న 100 శాతం వాటా.. ఈ వాటా విలువ రూ.95.26 కోట్లుగా పేర్కొన్నారు. అదనంగా బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మార్కెట్ పెట్టుబడుల రూపంలో రూ.7.36 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు తెలిపారు.



స్థిరాస్తుల విషయానికి వస్తే.. బిహార్‌లోని రోహ్తాస్ జిల్లాలో మూడు ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న పాత రైస్ మిల్, పాట్నాలోని పాట్లిపుత్ర కాలనీ, ఢిల్లీలోని వసంత్ విహార్, ఘాజియాబాద్‌లో నివాస గృహాలు, అలాగే పూర్వీకుల ఆస్తుల్లో వాటా ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఆయన స్థిరాస్తుల మొత్తం విలువ రూ.73.87 కోట్లు కాగా.. భార్య స్థిరాస్తుల విలువ రూ.12.42 కోట్లుగా వెల్లడైంది.

## పవన్ కళ్యాణ్ సర్జరీపై భార్య అన్నా భావోద్వేగ పోస్ట్ వైరల్ ..

### ఆరోగ్యంపై కీలక అప్‌డేట్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో పవన్ కళ్యాణ్ కుడి భుజానికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. సర్జరీ అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్య వర్గాలు తెలిపాయి. ఈ క్లిష్ట సమయంలో పవన్ కళ్యాణ్‌కు అండగా నిలిచిన ఆయన భార్య అన్నా కొణిదెల సోషల్ మీడియాలో చేసిన భావోద్వేగ పోస్టు అభిమానులను కదిలించింది. భర్త ఆరోగ్యం గురించి ఆమె వ్యక్తం చేసిన భావాలు ప్రస్తుతం విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

## ఈ రాత్రే అంతరిక్ష యాత్రకు అనిల్ మీనన్..

### వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తిరిగి భూమికి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:**

భారత సంతతికి చెందిన నాసా ఆస్ట్రోనాట్ డాక్టర్ అనిల్ మీనన్ ఇయ్యాల రాత్రి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరనున్నారు. కజకిస్థాన్ లోని బైకనూర్ కాస్మోడ్రోమ్ నుంచి భారత కాలమానం ప్రకారం రాత్రి 8:17 గంటలకు సోయజ్ ఎంఎస్-29 వ్యోమనౌకలో ఆయన ప్రయాణం ప్రారంభమవుతుంది. ఈ యాత్ర సుమారు 8 నెలలపాటు సాగనుండగా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఆయన భూమికి తిరిగి వస్తారు. అనిల్ మీనన్ మొదటి అంతరిక్ష ప్రయాణం ఇది. అంతరిక్షంలో సుదీర్ఘకాలం మానవులు గడిపితే ఎదురయ్యే వైద్యపరమైన సవాళ్లపై పరిశోధనలు చేయడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం. భవిష్యత్తులో చేపట్టబోయే సుదూర అంతరిక్ష యాత్రలకు ఈ పరిశోధనల ఫలితాలు కీలకం కానున్నాయి. ఆయనతోపాటు రష్యన్ వ్యోమగాములు ప్యోటర్ డబ్రోవ్, అన్నా కికినా కూడా ఈ యాత్రలో పాల్గొంటున్నారు. ప్రయోగానికి కొన్ని గంటల ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఆనందాన్ని పంచుకున్న అనిల్.. ఈ యాత్రకు తాను సిద్ధంగా




ఉన్నానని, మద్దతుగా నిలిచిన నాసాతోపాటు కుటుంబసభ్యులు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోదీ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన నాయకుడు..

### - బేర్ గ్రిల్స్ ప్రశంసలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** బ్రిటిష్ అడ్వెంచరర్, ప్రముఖ టెలివిజన్ వ్యాఖ్యాత బేర్ గ్రిల్స్ మరోసారి ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన నాయకుల్లో మోడీ ఒకరు అంటూ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం వైరల్‌గా మారింది. మాజీ అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, బ్రిటన్ యువరాజు ప్రిన్స్ విలియంతో పాటు ప్రధాని మోడీతో కలిసి దిగిన ఫొటోలను




పంచుకున్న బేర్ గ్రిల్స్.. నిజమైన గొప్ప నాయకులు ఎప్పుడూ గట్టిగా మాట్లాడేవారు కాదని వ్యాఖ్యానించారు. బేర్ గ్రిల్స్ తన పోస్ట్‌లో.. "ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన నాయకుల్లో కొందరిని కలిశాను. కానీ నిజంగా గొప్ప నాయకులు ఎప్పుడూ పెద్దగా హడావుడి చేయరు." అని రాశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. ఇక.. 2019లో ఉత్తరాఖండ్‌లోని జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్‌లో చిత్రీకరించిన 'మ్యాన్ వర్సెస్ వైల్డ్' ప్రత్యేక ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ, బేర్ గ్రిల్స్ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడవుల్లో ట్రెక్కింగ్ చేయడం, భారీ వర్షంలో ప్రయాణించడం, గడ్డి, వెదురు సహాయంతో తాత్కాలిక తెప్ప తయారు చేయడం వంటి సాహస కార్యక్రమాలు చేపట్టారు.

## షేక్ హసీనా ఢాకాకు తిరిగి వస్తే జైలుకే

### - చట్ట ప్రకారమే చర్యలు : బంగ్లాదేశ్ మంత్రి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఢాకాకు తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆమె తిరిగి రాడవంపై బంగ్లాదేశ్ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనా తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తే చట్ట ప్రకారం అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని ఆ దేశ విదేశాంగ శాఖ సహాయ మంత్రి షామా ఒబైద్ ఇస్లాం స్పష్టం చేశారు. హసీనా ఎక్కడ లొంగిపోయినా, బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టిన వెంటనే చట్ట పరమైన ప్రక్రియ అమలవుతుందని పేర్కొన్నారు. హసీనా లొంగిపోతే ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ప్రకారమే చర్యలు తీసుకుంటామని షామా ఒబైద్ తెలిపారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని అన్నారు. ఆమె ఇప్పటికే కోర్టులో దోషిగా తేలిన వ్యక్తి, అందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించాల్సిన అంశమేమీ లేదన్నారు. భారత్‌లో లేదా బంగ్లాదేశ్‌లో లొంగిపోయినా ముందుగా జైలుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. హసీనా బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చిన తర్వాత చట్టపరమైన ప్రక్రియ ఏ విధంగా ముందుకు సాగాలనే అంశాన్ని న్యాయవ్యవస్థే నిర్ణయిస్తుందని మంత్రి చెప్పారు.



## హాఫీజ్ సయీద్‌పై ఎన్ఐఏ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్

### - ఆ ప్రాంతంలోనే తలదాచుకున్నట్లు గుర్తింపు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** పహల్గామ్ ఉగ్రదాడి కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అధినేత హాఫీజ్ సయీద్‌పై జమ్మూలోని ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేసింది. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అనుబంధ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన రెండు రోజుల తర్వాత జూలై 8న ప్రత్యేక న్యాయస్థానం ఈ ఉత్తర్వులు వెలువరించింది. పహల్గామ్ ఉగ్రదాడి కేసులో హాఫీజ్ సయీద్ కీలక నిందితుడని ఎన్ఐఏ కోర్టుకు వివరించింది. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఉన్న సర్ఘోడా ప్రాంతంలో ఉంటున్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపింది. అతడు ఉద్దేశపూర్వకంగానే అరెస్టు నుంచి తప్పించుకుంటున్నాడని కోర్టుకు నివేదించింది. దర్యాప్తును నిష్పాక్షికంగా, సమగ్రంగా పూర్తి చేసేందుకు సయీద్‌ను అరెస్టు



చేసి కస్టడీలో విచారించడం తప్పనిసరి అని ఎన్ఐఏ వాదించింది. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు అతడిపై ఓపెన్-డేటెడ్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# ఆ సంస్థతో మాకు సంబంధం లేదు.. ఎన్టీఆర్ కార్యాలయం కీలక ప్రకటన!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 14:** ఎన్టీఆర్ కార్యాలయం కీలక ప్రకటన చేసింది. 'రా ఎన్టీఆర్ ' సంస్థతో తమకు ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చింది. ఎన్టీఆర్ పేరుతో ప్రకటనలు చేయడానికి గానీ, కార్యక్రమాలు నిర్వహించడానికి గానీ ఎలాంటి అధికారం లేదని స్పష్టం చేసింది. ఎన్టీఆర్ కి సంబంధించిన సేవా, ప్రజా సంక్షేమ కార్యక్రమాల వివరాలు కేవలం ఆయన లేదా ఆయన అధికారిక బృందం ద్వారా మాత్రమే వెల్లడి అవుతాయని తెలిపింది. ఈ అంశంపై ఇదే తమ నుండి తుది వివరణ అని స్పష్టం చేసింది. మీడియా, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వర్గాలు, అభిమానులు ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని, కేవలం అధికారిక వర్గాల ద్వారా వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని కోరింది. ఇదిలా ఉంటే ఈ నెల 18న ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశం ఉంటుందని ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. దీంతో మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలోనూ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ ప్రచారం ఉత్తిదే అని చెప్పేందుకు ఎన్టీఆర్ కార్యాలయం ప్రకటన చేయాల్సిన పరిస్థితి వచ్చింది.



## శ్రీయ ధన్వంతరి అందాల షో..



పోరగాళ్ల గుండెల్లో కాక పుట్టిస్తూ ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 14:** హాట్ హాట్ ఫోజులతో పోరగాళ్ల గుండెల్లో సెగలు పుట్టిస్తుంది శ్రీయ ధన్వంతరి. అందాల వడ్డింపులో ఈ బ్యూటీ ఏ మాత్రం తగ్గడం లేదు. వయ్యారాలన్నీ ఒలకబోస్తూ పరువాలన్నీ ప్రదర్శించేస్తుంది. సక్సెస్ ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా దూసుకెళ్తుంది. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.

## లెనిన్ హిట్ తర్వాత.. దేవకన్యలా మెరిసిపోతున్న భాగ్యశ్రీ భోర్సే..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 14:** ఇటీవలే లెనిన్ సినిమాతో మంచి విజయం అందుకుంది భాగ్యశ్రీ భోర్సే. తాజాగా చీరకట్టులో అందాలు ఆరబోస్తూ దేవకన్యలా మెరిపిస్తున్న ఫోటోలను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.




## ఎద అందాలతో.. సెగలు పుట్టిస్తూ హాట్ బ్యూటీ..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 14:** ప్రియాంక జవాల్కర్ ఎద అందాలతో సెగలు పుట్టిస్తున్న ఫొటోలను నెట్టింట షేర్ చేశారు. మోడ్రన్ డ్రెస్‌లో ఉన్న ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోరగాళ్లె ఆమె అందానికి ఫ్లాట్ అవుతున్నారు.

## పెళ్లి తిప్పలు తట్టుకోలేక... గుండు గీసుకున్న ఇన్‌స్టాగ్రామ్ బ్యూటీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** గీ కీర్తనా మీనన్ అనే ఇన్‌స్టాగ్రామ్ క్రియేటర్ చేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగ హల్ చల్ చేస్తోంది.. "లగ్గం చేసుకో... లగ్గం చేసుకో" అని ఇంట్లో వాళ్ళు గిచ్చుడు తట్టుకోలేక, ఈ పిల్ల ఏకంగా తలపై ఉన్న జుట్టునంత తీసేసి గుండు కొట్టించుకుంది."మా అమ్మ నాకు పెళ్లి చేయాలని చూస్తోంది" అంటూ ఈ




వీడియో నెట్‌లో పెట్టడమే ఆలస్యం... నిమిషాల్లో లక్షల వ్యూస్, వేల కామెంట్లతో వైరల్ అయిపోయింది. తనకు జుట్టు అంటే ప్రాణమని, కానీ తన లైఫ్ డెసిషన్స్ తనే తీసుకోవాలనే స్వేచ్ఛ కోసం ఈ కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పలేదని కీర్తన చెప్పింది.ఇక గిది చూసిన నెటిజన్లు, ముఖ్యంగా పోరిలు "ప్లాన్ అదిరింది చెల్లెమ్మ", "జుట్టు సెల్ఫ్ రెస్పెక్టే ముఖ్యం" అంటూ ఫుల్ సపోర్ట్ ఇస్తున్నారు. పెళ్లి ఒత్తిడి తట్టుకోలేక సతమతమయ్యే ఎంతో మందికి కీర్తన పెద్ద ఇన్‌స్పిరేషన్ అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మొత్తానికి గీ గుండు ముచ్చట ఇప్పుడు సోషల్ మీడియాలో మహిళల హక్కులపై సరికొత్త చర్చకు దారితీసింది..

## విజయ్ సేతుపతి 'ట్రైన్'వచ్చేస్తోంది..

### రిలీజ్ ఆగస్టులోనే

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 14:** 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు మిస్కిన్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ట్రైన్'. ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రముఖ నిర్మాత కలైపులి ఎస్. థాను అధికారికంగా



ప్రకటించారు. చెన్నైలో ఇటీవల జరిగిన టీజర్ లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.ఇటీవల విడుదలైన 43 సెకన్ల నిడివి గల టీజర్, చిత్రంపై అంచనాలను భారీగా పెంచింది. వేగంగా దూసుకెళ్తున్న 'బ్లూ మౌంటెన్ ఎక్స్‌ప్రెస్' రైలును కొంతమంది సాయుధులు తమ అధీనంలోకి తీసుకోవడం, ఆపదలో ఉన్న ప్రయాణికులను కాపాడేందుకు విజయ్ సేతుపతి చేసే వీరోచిత పోరాటం వంటి ఉత్కంఠభరిత సన్నివేశాలతో టీజర్‌ను ఆకట్టుకునేలా రూపొందించారు.ఈ కార్యక్రమంలో నిర్మాత మాట్లాడుతూ, "ఈ సినిమాను ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం" అని పేర్కొనగా, దర్శకుడు మిస్కిన్ సరదాగా జోక్యం చేసుకుంటూ కచ్చితమైన తేదీని ప్రకటించాలని కోరారు. ఆగస్టు 14న మరో సినిమా ఉందంటూ ఆయన చమత్కరించడంతో సభలో నవ్వులు పూశాయి.

## అందాల ఆరబోతకు హద్దులు చెరిపేసిన నైనా గంగూలీ



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 14:** అందాల భామ నైనా గంగూలీ సోషల్ మీడియాలోను తన అందాల ఆరబోతకు ఎలాంటి హద్దులు లేవంటూ దూసుకుపోతుంది.

## పాపం హాస్పిటల్ బెడ్‌పై భర్త.. పక్కనే నిలబడి డ్యాన్స్ చేస్తూ రీల్స్ చేస్తూ పిచ్చులక్క..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** లైకులు, వ్యూస్ కోసం జనాలు ఎంతకైనా తెగిస్తున్నారు అనడానికి గీ



వీడియోనే పెద్ద ఉదాహరణ భయ్యా! ఒకాయన పాపం ఒంట్లో బాలేక హాస్పిటల్ బెడ్‌పై సెలైన్ బాటిల్స్, మెడికల్ సామాన్ల మధ్య నరకం చూస్తుంటే... ఆయనకు సపర్యలు చేయాల్సిన పెళ్లాం పక్కనే నిలబడి మొబైల్ కెమెరా ఆన్ చేసి, ట్రెండింగ్ పాటకు కిర్రాక్ స్టెప్పులేసింది. హాస్పిటల్ వార్డు అని కూడా చూడకుండా రకరకాల ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ డ్యాన్స్ చేసి, ఆ వీడియోను నెట్‌లో పడేసింది.గీ వీడియో బయటకొచ్చిందో లేదో... నెటిజన్లు ఆ పిల్లలకు గట్టిగ క్లాస్ పీకుతున్నారు. "ఈ రోజుల్లో బంధాల కంటే వ్యూస్, లైకులే ముఖ్యం అయిపోయాయా? మొగుడు హాస్పిటల్‌లో ఉంటే బాధపడాల్సింది పోయి, గిలాంటి చిల్లర డ్యాన్సులు ఏందిరా బాయ్" అంటూ ఫుల్ ఫైర్ అవుతున్నారు. సోషల్ మీడియా పిచ్చి మనుషుల్లో కనీస మానవత్వాన్ని చంపేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గీ ముచ్చట సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండగా... హాస్పిటల్స్ అనేవి రోగులు ప్రశాంతంగా ఉండేందుకని, అక్కడ గిలాంటి వికృత చేష్టలు చేయొద్దని డాక్టర్లు కూడా వార్నింగ్ ఇస్తున్నారు. మెడ, లైకుల కోసం మొగుడి జబ్బును కూడా వాడుకున్న గీ భార్య వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది..

## మొబైల్‌తో కొట్టి చంపిన ఆదర్శ పెళ్లాం.. పాపం మొగుడు..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** ఫోన్ విసిరికొడితే ప్రాణమే పోయిన వింత లొల్లి గిప్పుడు బాలంగీర్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది భయ్యా! చిమిని భాటిపాడు గ్రామానికి చెందిన స్వప్నేశ్వర్ మిశ్రా అనే ఆయన మొన్న 9న కడుపు నొప్పితో హాస్పిటల్‌లో జాయిన్ అయి, పరిస్థితి విషమించి చనిపోయాడు. అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ బయటపడింది.మృతుడి తండ్రి ప్రఫుల్ల కుమార్ పోలీసులకు ఇచ్చిన కంప్లైంట్ ప్రకారం... జూన్ 21న మొగుడు పెళ్లాల మధ్య గట్టిగ లొల్లి అయింది. ఆ కోపంలో భార్య అనామిక ఏకంగా మొబైల్ ఫోన్‌ను భర్తపైకి విసిరికొట్టింది. అది కాస్తా తలకు బలంగా తగలడంతో పెద్ద గాయమై, కుట్లు కూడా పడ్డాయి. ఆ దెబ్బ వల్లే తన కొడుకు చనిపోయాడని తండ్రి ఏడుస్తూ చెప్తున్నాడు. చనిపోయే ముందు ఆఖరిసారి కూతురిని చూడాలని కొడుకు కోరినా, అనామిక వాళ్ళు పాపను రానివ్వలేదని ఆవేదన చెందారు.కానీ, ట్విస్ట్ ఏందంటే... స్వప్నేశ్వర్ తాజాగా లివర్ ప్రాబ్లంతో బాధపడుతున్నాడని, కడుపు నొప్పి, వాంతుల వల్లే హాస్పిటల్‌లో చేరాడని పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం పోలీసులు కేసు బుక్ చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. తలకు తగిలిన ఫోన్ దెబ్బ? లేక లివర్ జబ్బా? అనేది పోస్టుమార్టం రిపోర్ట్ వస్తేనే క్లారిటీ వస్తుంది!

## 'సార్, మిమ్మల్ని హగ్ చేసుకోవచ్చా?'..

### సీఎం విజయ్ రియాక్షన్ ఇదే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 14:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరోసారి తన నిరాడంబరతతో, మానవీయ కోణంతో ప్రజల మనసులను గెలుచుకున్నారు. చెన్నైలో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో ఓ యువ డాక్టర్ ఆయనను ఆప్యాయంగా కౌగిలించుకున్న ఘటన అందరినీ ఆకట్టుకుంటోంది. "సార్, మిమ్మల్ని ఒకసారి హగ్ చేసుకోవచ్చా?" అని ఆ డాక్టర్ అడగ్గా, సీఎం విజయ్ చిరునవ్వుతో అంగీకరించి



అతడిని ఆప్యాయంగా హత్తుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.తమిళనాడు వైద్యారోగ్య శాఖలో కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించేందుకు చెన్నైలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 751 మంది అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, 1,393 మంది హెల్త్ ఇన్‌స్పెక్టర్లతో కలిపి మొత్తం 2,144 మందికి సీఎం విజయ్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే స్టేజ్‌పైకి వచ్చిన ఓ జూనియర్ డాక్టర్, తన అభిమాన నేతను చూసి ఈ విధంగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396